శుక్రవారం 14 మార్చి 2025

పేజీలు : 06
సంపుటి : 10
సంచిక : 106

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

## విద్యుత్ వాడకమే
# అభివృద్ధి సూచిక

- విద్యుత్ సంస్కరణలతో గాడిలో పెట్టా
- ప్రపంచబ్యాంక్ జీతగాడని ఎదదేవా చేసారు
- అయినా ముందుచూపుతో మిగులు విద్యుత్ సాధించా
- సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక
- విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి13అక్షరవిజేత :** ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు.గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. మిగతా 2లో...

## ఎపిలో ఐదుగురు ఎమ్మెల్సీలు
# ఏకగ్రీవ ఎన్నిక

- ధృవీకరణ పత్రాలు అందుకున్న అభ్యర్థులు



**అమరావతి,మార్చి13అక్షరవిజేత :** ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార పార్టీలో ఉన్న కూటమి పార్టీలకు చెందిన ఐదుగురు ఎన్నికయ్యారు. టీడీపీ తరుపున కావలి గ్రీష్మ, తిరుమల నాయుడు, బీద రవిచంద్ర, బీజేపీ నుంచి సోము వీర్రాజు , జనసేన పార్టీ నుంచి కొణిదెల నాగబాబు ఎన్నికయ్యారు. వైసిపికి 11 మంది మాత్రమే సభ్యులు ఉండడంతో పోటీ చేసినా గెలుపొందే అవకాశాలు లేకపోవడంతో రంగంలోకి దిగలేదు. దీంతో 5 పోస్టులకు ఐదుగురు మాత్రమే కూటమి మిగతా 2లో...

## పెట్టుబడి పెట్టే పరిశ్రమల
# స్థాపనకు చర్యలు

- ప్రాజెక్టుల పురోగతిని నిత్యం పరిశీలించాలి
- స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలో సీఎం



**అమరావతి,మార్చి13అక్షరవిజేత :** రాష్ట్రానికి పెట్టుబడుల విషయంలో ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు వెంటనే గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం అధ్యక్షతన అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం జరిగింది. ఇప్పటికే ఆమోదం తెలిపిన, ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టుల పురోగతిపై నిత్యం పరిశీలించాలని, దీని కోసం ట్రాకర్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా వస్తున్న పెట్టుబడుల మిగతా 2లో...

## ఇంటర్ విద్యలో
# సమూల మార్పులు

- మ్యాథ్స్ ఎబి ఇక ఒకే సబ్జెక్టుగా పరిగణన
- బాటనీ,జువాలజీ సబ్జక్టుల విలీనం
- ఏటా ఫిబ్రవరి చివరి వారంలోనే ఇంటర్ పరీక్షలు
- ఏప్రిల్ 7నుంచే ఇంటర్ తరగతులు ప్రారంభం
- ఇంటర్ విద్యలో ఎంబైపిసి కోర్సులకు అనుమతి
- ఇంటర్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ ప్రకటన



**అమరావతి,మార్చి13అక్షరవిజేత :** ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. మంత్రి లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇంటర్ మ్యాథ్స్ ఎ-బి ఒకే సబ్జెక్ట్‌గా, బోటనీ, జువాలజీ ఒకే సబ్జెక్ట్‌గా పరిగణించాలని నిర్ణయించారు. ఇకపై ఏటా ఫిబ్రవరి చివరి వారం నుంచే ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జూనియర్ కాలేజీల్లో ఎం బైపీసీ కోర్సుకు అనుమతిచ్చారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి.. జూన్ 1వ తేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయని లోకేశ్ తెలిపారు. జూన్ 1కి బదులుగా ఏప్రిల్ 7 నుంచి ఇంటర్ మిగతా 2లో...

## యువతలో నైపుణ్యం పెంపొందించే యత్నం

### టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో ఎపి ఒప్పందం

**అమరావతి,మార్చి13అక్షరవిజేత :** యువతలో ఏఐ నైపుణ్యాలు పెంచేందుకు టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏడాది వ్యవధిలో 2 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, ఏపీఎస్ఎస్‌డీ ఎంవోయూ చేసుకున్నాయి. ఐటీ, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. దాదాపు 2 లక్షల మంది రాష్ట్ర యువతకు అంతర్జాతీయంగా ఉద్యోగాలు వచ్చే విధంగా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇవ్వనుంది. 50 గ్రామీణ ఇంజినీరింగ్ కాలేజీల్లో 500 మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనుంది. 10వేల మంది విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో, 30 ఐటీఐల్లోని 30 వేల మంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఏఐ శిక్షణ ఇవ్వనుంచి. మిగతా 2లో...

## దక్షిణాదిని దెబ్బకొట్టే కుట్రలు

### డిలిమిటేషన్‌పై షర్మిల విమర్శలు



**విజయవాడ,మార్చి13అక్షరవిజేత :** నియోజకవర్గాల పునర్విభజనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా స్పందించారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రతికారం తీర్చుకోవాలని చూస్తోందంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ప్రభావం లేనందునే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. డీలిమిటేషన్‌పై బీజేపీ ఏకపక్షంగా వ్యవహరించకుండా అఖిల పక్షంఏర్పాటు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించే కుట్ర బీజేపీ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డన్న చెప్పిన మాటలు అక్షర సత్యం. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేయడం అంటే కుటుంబ నియంత్రణ పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేయడమే. 1971 తర్వాత సౌత్ కంటే ఉత్తర భారతదేశంలోనే అత్యధికంగా జనాభా పెరిగింది. మిగతా 2లో...



## నేడు జనసేన విజయకేతన సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు
- దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

వివరాలు 2లో

## అమరావతి రైతులకు అండగా
# నిలిచా

### 15న శ్రీనివాస కళ్యాణంలో అంతా పాల్గొనాలి: బీఆర్ నాయుడు

**అమరావతి,మార్చి13అక్షరవిజేత :** గత ప్రభుత్వ హయాంలో చేసిన మూడు రాజధానుల ప్రకటనతో అమరావతి ప్రాంత రైతుల వెంట ఉండాలని నిర్ణయించుకున్నానని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. రైతు బిడ్డగా అండగా నిలిచానని.. కేసులు పెట్టినా వెనుకడుగు వేయలేదన్నారు. వెలగపూడిలో రాజధాని రైతు ఐకాస ఆధ్వర్యంలో బీఆర్ నాయుడుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'చంద్రబాబు సూచన మేరకు రాజధాని రైతులతో సమావేశమయ్యాను. విజయవాడ, రాజమహేంద్రవరంలో పాదయాత్రలో పాల్గొన్నాను. అమరావతి లాంటి ఉద్యమం ఇప్పటి వరకు చూడలేదు. రాజధాని రైతులు, మహిళల కన్నీరులో వైకాపా కొట్టుకుపోయింది.

## మరోమారు ప్రయోగం విఫలం

- సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష



**వాషింగ్టన్,మార్చి13అక్షరవిజేత :** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడింది. అమెరికాలోని ఎ÷-లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు మిగతా 2లో...

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన

### గవర్నర్ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలి
### గవర్నర్ నజీర్‌ను కలిసి విన్నవించిన వైకాపా నేతలు

**విజయవాడ,మార్చి13అక్షరవిజేత :** రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతున్న నేపథ్యంలో తక్షణం గవర్నర్ జోక్యం చేసుకోవాలని వైకాపా కోరింది. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం రాజ్‌భవన్ బయట పలువురు మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి శాసనమండలి మిగతా 2లో...

మొదటిపేజీ తరువాయి

## ఎపిలో ఐదుగురు ఎమ్మెల్సీలు

సభ్యులు నామినేషన్ వేయడంతో వారంతా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాగా.. మార్చి 10న నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. అంతకు ముందే జనసేన పార్టీ అభ్యర్థి నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు.

## పెట్టుబడి పెట్టే పరిశ్రమల స్థాపనకు చర్యలు

ప్రతిపాదనలను పరిశీలించారు. పరిశ్రమలు, విద్యుత్, పర్యాటకం వంటి రంగాల్లో మొత్తం 10 సంస్థలు రూ.1,21,659 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాగా.. ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 80,104 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గత మూడు ఎస్ఐపీబీ సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టులు, వాటి పురోగతిని సీఎం సమీక్షించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ చొప్పున మొత్తం 175 నియోజవకర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా తొలుత జిల్లాకు ఒకటి చొప్పున 26 జిల్లాల్లో తక్షణం 26 పార్కులు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను నెలరోజుల్లోగా రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో 5 సెంటర్లు నెలకొల్పాలని చెప్పారు. పెట్టుబడులు గ్రౌండ్ అయ్యే వరకు ఆయా సంస్థల వెంటపడాలని, నిరంతరం ఫాలోఅప్ చేయాలని సూచించారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు, క్షేత్ర స్థాయిలో ఆయా ప్రాజెక్టులు పనులు మొదలుపెట్టేలా చూడాలన్నారు.

## దక్షిణాదిని దెబ్బకొట్టే కుట్రలు

ఒక్క ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుంటే 8 కోట్ల నుంచి 24 కోట్లకు జనాభా పెరిగింది. పెరిగే స్థానాలు కలుపుకుంటే.. రెండు రాష్ట్రాల నుంచే ఏకంగా 222 ఎంపీలు లోక్ సభలో ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఇదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం పెరిగే సీట్ సంఖ్య 12 మాత్రమే. దక్షిణాదిలో పెరిగే సీట్లు పదుల సంఖ్యలో ఉంటే, ఉత్తరాదిలో ఆ సంఖ్య వందలాదిగా ఉంటోంది. డీలిమిటేషన్‌పై బీజేపీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా అఖిలపక్షం ఏర్పాటు చేయాలి. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించకపోవడం తగదు. దాటవేసే ధోరణి అవలభించడం అన్యాయం. బీజేపీతో కూటమి పొత్తులో ఉన్నారని మౌనం వహిస్తే.. చేతులు కాలాక ఏం పట్టుకున్నా ఉపయోగం లేదని గ్రహించాలి.

## మరోమారు ప్రయోగం విఫలం

క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడించింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడింది. క్రూ-10 ద్వారా కొత్త బృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

## ఇంటర్ విద్యలో సమూల మార్పులు

మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశాలు జరగనున్నాయని చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలు మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఇంటర్మీడియట్‌లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజీల వైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేపట్టారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్‌లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుండి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు. విద్యార్థులకు స్జబెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ స్జబెక్టులను 2వ స్జబెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్‌లో ఒక స్జబెక్టును 2వ స్జబెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలల్లో ఎంబైపీసీ ప్రవేశపెట్టాలనే ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ స్జబెక్టులు అంతర్భాగాలుగా 6 స్జబెక్టులతో ఎంబైపీసీ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 స్జబెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్‌తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి. ఇంటర్మీడియట్‌లో ఇప్పటివరకు రెండు స్జబెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఏ, బీ లను ఇకపై ఒకే స్జబెక్టుగా విలీనం చేశారు. అలాగే బైపీసీ విద్యార్థులకు బాటనీ, జువాలజీలు కలిపి ఒకే స్జబెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా స్జబెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది. ఈఏపీసెట్, జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు.కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్‌మెంట్ కోసం ఇంటర్మీడియట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాల ప్రశ్నల్లో 10 శాతం తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు (ఓఅఖిలు), ఖాళీలను పూరించే రూపంలో ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. ఔ౯ుఖిఈ స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్‌ను ప్రవేశపెట్టనున్నారు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, ఈ స్థాయి ప్రకారం వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు. వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు.

# రాష్ట్ర యూనిట్ గా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు జరపాలి

**మాదిగ మాదిగ ఉప కులాల తో పాటు ఎస్సీల్లోని అన్ని ఉపకులాల అభివృద్ధి అభివృద్ధి కాంక్షించి సామాజిక న్యాయాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకై కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ**




అక్షర విజేత మంగళగిరి....!

రాష్ట్ర యూనిటీగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలనిఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు మాదిగ జాతి తరపున ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎస్సీ వర్గీకరణ జీవోను తీసుకువచ్చి 1999 నుండి 2004 వరకు వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉపకులాలతో పాటు ఎస్సీ లోని మిగిలిన ఉప కులాలకు సామాజిక న్యాయం అందించి విద్యా ఉద్యోగం ఆర్థిక రంగాలలో వేలాది అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆయన అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకలాలకు సామాజిక న్యాయం అందించారని కొనియాడారు. అలాగే రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నిర్దిష్ట కాల పరిమితిలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పర్యటించి వర్గీకరణకు అనుకూలంగా నివేదికను సమర్పించినందుకు స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా యూనిటీగా వర్గీకరణ అనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకొని దేశంలో ఆయా రాష్ట్రాల వలే రాష్ట్ర యూనిటీ గానే వర్గీకరణ అమలు చేయాలని బ్రహ్మయ్య మాదిగ విజ్ఞప్తి చేశారు. జిల్లా యూనిటీగా వర్గీకరణ చేసిన మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వర్గీకరణ చేసినా కూడా ఉపయోగం ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో సమస్యతకమైన జిల్లా యూనిటీ వర్గీకరణ అనే ఆలోచనకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం అందించే విధంగా రాష్ట్ర యూనిటీ గానే వర్గీకరణ చట్టం అమలు చేయుటకు నిర్దిష్ట చర్యలు వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని రాష్ట్ర యూనిటీగా వర్గీకరణ ఒప్పించే ప్రయత్నం చేయాలని బ్రహ్మయ్య మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ ఏటుకూరు విజయ్ కుమార్, మాదిగ లాయర్స్ ఫెడ్రేషన్ స్టేట్ కన్వీనర్ న్యాయవాది, చిలువూరు నాగరాజు మాదిగ, జిల్లా అధ్యక్షుడు కిన్నెర నాగరాజు, కొమరాల శ్రీనివాసరావు, నలుకుర్తి నవీన్, ఈపూర్ ఆదాం, పులి దాసు, వి భూషణం, పాల్గొన్నారు.

## విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

మొదటిపేజీ తరువాయి



గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యుసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు. 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలు 9 శాతంగా ఉన్నాయన్నారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తామని తెలిపారు. 960 మెగావాట్ల జల విద్యుత్ కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో తొలి సంస్కరణలు తీసుకొచ్చింది తెదేపా ప్రభుత్వమేనని చంద్రబాబు అన్నారు. శాసనసభలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్‌మిషన్‌గా విభజించాం. ఎనర్జీ ఆడిటింగ్ తీసుకొచ్చాం. కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం. ఆనాడు తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలను చూసి సంతోషించాం. వ్యవసాయానికి యూనిట్‌కు వసూలు చేసే పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకుంది తెదేపా ప్రభుత్వమే. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉండేది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దాన్ని సవాల్‌గా తీసుకున్నాను. 2014 డిసెంబర్‌కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేసి.. జనవరి 2018 నాటికి మిగులు విద్యుత్ సాధించిన రాష్ట్రంగా మార్చాను. ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. 9 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తున్నాం. నేను 1995లో మొదటిసారి సీఎం అయ్యేసరికి 10 నుంచి 15 గంటల పాటు కరెంట్ కోతలుండేవి. పరిపాలన ఎలా ఉండాలో ఆలోచించా.. అందుకు అనుగుణంగా ప్రణాళికలతో ముందుకెళ్లా. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చాం. ప్రపంచం మొత్తం అధ్యయనం చేశా..

# నేడు జనసేన విజయకేతన సభ

## భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

**కాకినాడ,మార్చి13:** జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు.ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటి మెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణ యించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంబించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది.

మొదటిపేజీ తరువాయి

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలనం

ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అన్ని పనులు తెలుగుదేశం వారికే చేయాలి.. వైఎస్సార్‌సీపీ వారికి ఏ పనీ చేయకూడదు.. అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేనంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ సమదృష్టితో పాలనను అందిస్తానంటూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన చంద్రబాబు, దానికి విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై తక్షణం గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజాస్వామిక స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో సంక్షేమాన్ని అందుకునే లబ్దిదారులకు పార్టీలు, వర్గాలు ఉండవని అన్నారు. ప్రభుత్వం నిర్ధేశిరచిన ప్రమాణాలతో అర్హతను బట్టి పథకాలను వర్తింపచేస్తారని, కానీ చంద్రబాబు మాత్రం ఒక వర్గానికి మాత్రమే మేలు చేయాలని, కొందరి పట్ల వివక్ష చూపించాలంటూ చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు చంద్రబాబులా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని ఏ రాజకీయపార్టీ అయినా వారి సిద్దాంతాలు, విధానాల ప్రకారం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మొత్తం ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలన్నదే వారి లక్ష్యంగా పెట్టుకుంటారని అన్నారు. ఏ పార్టీ అయినా వ్యక్తిగత ఏజెండాతో పనిచేయవని, కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు దానికి భిన్నంగా చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై తక్షణం స్పందించాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు. సామాన్యుల అవసరాలకు కూడా రాజకీయ పార్టీ రంగు పులమడం దారుణమన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ మెడలు వంచి ప్రజలకు ప్రయోజనాలు కలిగించేలా వ్యవహరిస్తామని తెలిపారు.

# 15 నుంచి ఆలిండియా టెన్నిస్ టోర్నమెంట్

## - 35 నుంచి 75ం డబుల్స్ విభాగాల్లో పోటీలు



**అక్షరవిజేత,భీమవరం :** ఈనెల 15 నుంచి 21 వరకు కాస్మోపాలిటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ భీమవరం కాస్మో పాలిటీన్ క్లబ్ లో నిర్వహిస్తున్నామని క్లబ్ కార్యదర్శి పెన్మెత్స వెంకట రామరాజు, వివి సుబ్రహ్మణ్య వర్మ తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. వెర్టెక్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) ఎండి వివిఅర్ వర్మ, మా క్లబ్ సభ్యుల ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నామని, మెన్స్ డబుల్స్ 35ం, 45ం,55ం,65ం, 70ం,75ం విభాగంలో టోర్నమెంట్ జరుగుతాయని తెలిపారు. భీమవరంలోని కాస్మో, ఎల్ హెచ్ టౌన్ హాల్, డిఎన్నార్, ఎస్ఆర్ కేఅర్ కళాశాల క్రీడ మైదానంలోని 8 కోర్టుల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, పలు రాష్ట్రాల నుంచి 220 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. 16న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, వెర్టెక్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) ఎండి వివిఅర్ వర్మలు ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో ఏం సుబ్బరాజు, యుఆర్ పిఅర్ వర్మ, ఏ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సరమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం





**అక్షరవిజేత,. లింగపాలెం:-** లింగపాలెం గ్రామంలో వెలసిన శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవములు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి.
ఈ నెల 8 వ తేది శనివారం నుండి 13 వ తేదీ గురువారం మధ్యాహ్నం వరకు మేళతాళాలతో డాన్సులతో, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జరిగుతుంది. అనంతరం 13 వతేది మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి అగ్నిగుండ ప్రవేశంతో తిరునాళ్ళ మహోత్సవములు ప్రారంభం అవుతాయి. 13వ తేదీ గురువారం నుండి 21వ తేది శుక్రవారం వరకు ప్రతిరోజూ పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవములు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 21వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు తాతిన రాధాకృష్ణ, అంగడాల రేవంత్, చిలుకబత్తుల శ్రీనివాసరావు, బి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లెవల్ 3 మాక్ డ్రిల్






**అక్షరవిజేత,. చింతలపూడి:-** ప్రజలతో అవగాహనా సదస్సు గ్యాస్ పైప్ లైన్ గురించి ... పారాదీప్ హైదరాబాద్ వారు చింతలపూడి మండలంలోని వెలగలపల్లి గ్రామంలో బుధవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మాకు డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ ఎస్ ఎచ్.శ్రీనివాసరావు పాల్గొని పలు సూచనలు చేశారు. ముందుగా ప్రజలను భాగస్వాములను చేస్తూ కొన్ని విషయాలు తెలియ జేశారు. ఎక్కడైతే గ్యాస్ లీక్ అయి ప్రజల దృష్టికి వస్తుందో సంబంధిత అధికారులకు గాని, టోల్ ఫ్రీ నంబర్స్ కు గాని తెలియజేయాలనీ, ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సమీప గ్యాస్ ప్రాంతంలో తారసపడిన గాని ముఖ్య అధికారులకు తెలియజేయాలనీ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమద్వర, ఫైర్ ఎస్ ఐ వెంకటరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యం. కుటుంబరావు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు ఎస్ ఎచ్ హరిహరణ్, సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ ఎస్ ఎచ్ మహమ్మద్ ఇమ్రాన్, ఎస్ ఎచ్ అనిల్ కుమార్, మెయింటినెన్స్ మేనేజర్లు, ఐ ఓ సి యల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ములియగుడ నుంచి వయ్యా మువ్వంవలస లింబగుడ కుమ్మరివలస టోకూరు వరకు బీటీ రోడ్డు పూర్తి చెయ్యాలి

## సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య డిమాండ్



**అక్షర విజేత అనంతగిరి:** అల్లూరి సీతా రామరాజు జిల్లా అనంతగిరి మండలం కొండిబ పంచాయితీలో గురువారం సీపీఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కిల్లో మోస్య కొండిభ పంచాయితీ మువ్వంవలస,లింబగుడ గ్రామాలలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ములియగుడ నుండి వయ్యా మువ్వంవలస, లింబగుడ,కుమ్మరివలస,టోకూరు వరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో బీటీ రోడ్డు మంజూరు అయిందని,సుమారు 6 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ రోడ్డు పనులు పూర్తి కాలేదని తెలిపారు.సంబందింత అధికారులు కాంట్రాక్టుకు లాభం కోసం పనిచేస్తున్నారని ప్రజల కోసం కాదని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభం చెయలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి సమర్ది నాగేశ్వరరావు,కిల్లో దొన్ను,సమర్ది నందు,రఘు,గోపాల్,రాజు,పొత్తి,డొంబు,రాము,గోపి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని సిఐటియు డిమాండ్



**అక్షర విజేత ఎమ్మిగనూరు** మార్చి 24 25 సమ్మెకు సిఐటియు మద్దతు కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని మార్చు 24 25 దేశవ్యాప్తంగా చేప టే బ్యాంకుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి శాఖ ప్రస్తుతము బ్యాంకులలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా ఏళ్ల తరబడి బ్యాంకులలో పోస్టులు భర్తీ చేయకుండా ఫిక్స్ టర్మ్ ఉద్యోగులను తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వం నియమించడం సరైనది కాదన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు క్రమేనా ప్రవేటి పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని సిఐటియు నాయకులు విమర్శించారు దేశవ్యాప్తంగా యునైటెడ్ ఫారం బ్యాంక్స్ యూని యన్స్ ఆధ్వర్యంలో చేపట్టే మార్చ్ 24 25 జరగబోయే సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రత్యక్షంగా బ్యాంకు ఉద్యోగులకు అండగా ఉంటుందని సిఐటి యు నాయకులు తెలిపారు ప్రజలకు ఖాతాదారులకు బ్యాంకు ఉద్యోగులు ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారు ప్రస్తుతము ఖాళీ పోస్టులు ఉన్నందువల్ల పని భారం పెరుగుతుంది కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా ఉద్యోగులకు వ్యతిరేకంగా ఫిక్స్ టర్మ్ ఉద్యోగులను నియమించడం పట్ల బ్యాంకు జవాబుదారితనం తగ్గుతుంది మరియు ఖాతాదారులకు సేవలు అందించడానికి సంపూర్ణ సహకారము ప్రస్తుత ఉద్యోగుల అందిస్తున్నారని తెలిపారు కాబట్టి బ్యాంకు ఉద్యోగులు చేపట్టే మార్చి 24 25 సమ్మెకు ఖాతాదారులు ప్రజలు ఉద్యోగులు వ్యాపారస్తులు సహకరించగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు నాయకులు వీరేషు నారాయణ సిఐటియు నాయకులు పి రాజు కే కాజా పాల్గొన్నారు

# గురుకుల కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అస్వస్థకు గురి అయిన బాలికల గురించి సబ్ కలెక్టర్, సంబంధిత వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్థులకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు చూసుకోవాలి.ఎమ్మిగనూరు గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అస్వస్థకు గురై ఆసుపత్రికి చేరిన సంఘటన విషయం విధితమే. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి. సంబంధిత వైద్యులతో, సబ్ కలెక్టర్ తో చరవాణి ద్వారా జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థులు బాగున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎండ వేడిమికి కారణమని ఎమ్మెల్యే.కి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ వేసవి కాలం కారణంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు జ్వరంతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు తాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గురుకుల కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వైద్యులు కూడా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని సూచించారు.

# టిడిపి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట..

## మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి





**అక్షరవిజేత, మంత్రాలయం (కోసిగి) :** కోసిగి మండలంలో ప్రతి రైతుకు పంట పొలాలకు సాగునీరు అందించేందుకు టిడిపి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసి కృషి చేస్తానని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. అన్నారు.బుధవారం కోసిగి సమీపంలో పులికనుమ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పైప్ లైన్ నుంచి 6.6 కోట్ల నిధులతో సుమారు 1500 ఎకరాల పొలాలకు సాగునీరు అందించే పైప్ లైన్ పనులను బుధవారం కోసిగి రైతులు టిడిపి నాయకులతో కలిసి మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. పరిశీలించారు.టిడిపి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మంత్రాలయం నియోజకవర్గనికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వలసలకు పుట్టినిల్లు అయిన కోసిగి మండలంలో వలసలను నివారించేందుకు కృషి చేస్తానన్నారు. అందులో భాగంగానే కోసిగి, పెద్దకడబూరు మధ్యలో ఉన్న పులికేనుమ ప్రాజెక్టు పైప్ లైన్ నుండి సుమారు 1500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు పి.వి.సి పైప్ లైన్,కంక్రీట్ పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కోసిగి మండలంలో ప్రతి రైతుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పులికనుమ ప్రాజెక్టు ఏఈ ప్రేమ్ కుమార్ కోసిగిమండల నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, వక్రని వెంకటేష్, జ్ఞానేష్, చింతలగేని నర్సిరెడ్డి,నడిగినేని అయ్యన్న, నాడిగినేని తాయన్న.బీజేపీ రాముడు మరియు రైతులు,టిడిపి నాయకుల కార్యకర్తలతో కలిసి ఆదోని రోడ్డులో ఉన్న పీకలబెట్ట వరకు పొలాలో జరుగుతున్న పైప్లైన్ పనులను పరిశీలించారు.అనంతరం పైప్ లైన్ మ్యాప్ మ్యాపును పరిశీలించారు.

# చెరువుల ఆక్రమణలు వెంటనే తొలగించాలి.. సీపీఐ మండల కమిటీ డిమాండ్



**అక్షరవిజేత,. చింతలపూడి:-** చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువుల విస్తీర్ణం సర్వే చేయించి సరిహద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగింపునకు చర్యలు తీసుకోవాలని సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ పావని కి సీపీఐ మండల కమిటీ వినతి పత్రం సమర్పించారు. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో 21 చెరువులు ఉన్నాయని, అవి ఆక్రమణకు గురి అయ్యాయని తెలిపారు. ఈ జాబితాలో చింతలపూడి పెద్ద చెరువు, మొహిద్దిన్ కుంట, మాదిగ చెరువు,పేరంరాజు కుంట, మాదాపుకుంట,రాళ్ల కుంట, బోయగూడం పెద్ద చెరువు,వేగి లింగేశ్వర స్వామి చెరువు, కోమటికుంట,విభూది కుంట, రంగన్న కుంట,సింగరాజు కుంట,రావులకుంట,కృష్ణ రాయుడు కుంట,రామికుంట, తాడిబంధం చెరువు, కోపులకుంట,కముజుల బంధం చెరువు,కొత్తచెరువు, ఈడిగాడి చెరువు,అయ్యగారు కుంట వీటిలో మూడు కుంటలు పూర్తిగా మాయమయ్యాయని ఆవేదన తెలియజేసారు. చింతలపూడి పెద్ద చెరువు బోయ గూడెం పెద్ద చెరువు వేగే లింగేశ్వర స్వామి చెరువు మొహిద్దిన్ కుంట ఆక్రమించబడి బిల్డింగులు కట్టబడ్డాయని ఇంకా భవన నిర్మాణాలు జరుగుతున్నాయని మిగిలిన చెరువులు సైతం ఆక్రమించబడి సాగుభూములుగా మారుతున్నాయని ఆర్ఎస్ఆర్ ప్రకారం 21 చెరువుల విస్తీర్ణం సర్వే చేయించి సరిహద్దులను గుర్తించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోగలరని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ చెరువులు కుంటల సంరక్షణ వలన చెరువులు కుంటలలో నీరు నిల్వ ఉండడంతో పాటు భూగర్భ జల ప్రమాణాలు పడిపోకుండా ఉంటాయని వేసవిలో పశుపక్షాదులకు త్రాగునీరు లభిస్తుందని అంతేగాక వరద నష్టాలు రావని భూతాపం వడగాల్పుల నుండి ప్రజలు సేద తీరుతారని పర్యావరణ ప్రాముఖ్యత దృష్ట్యా భవిష్యత్ తరాల కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు చెరువులు కుంటలు సంరక్షణ ఎంతైనా ఉందని అందువలన చెరువులు కుంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ప్రత్యక్ష ఆందోళనలకు కూడా సిద్ధమవుతుందని తెలియజేశారు.కార్యక్రమం లో సిపిఐ మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ,పట్టణ నాయకులు ఎస్కే కాలేషా తాడిగడప మాణిక్యాలరావు, మోర్తా లక్ష్మణరావు తదితరులు ఉన్నారు

# పెదకోట పంచాయితీలో జనచైతన్య యాత్ర





**అక్షర విజేత అనంతగిరి:** అల్లూరి సీతా రామరాజు జిల్లా అనంతగిరి మండలం మారుమూల పెదకోట పంచాయితీలో గల రేగులపాలేం, కొండిభకోట,టముటు,చింతలపాలేం గ్రామాల్లో పర్యటించి హైడ్రో పవర్ ప్రోజెక్టు అనుమతులు రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ జనచైతన్య యాత్రలో ప్రభావిత ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జనచైతన్య యాత్రలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలతో జడ్పీటీసీ దీసరి గంగరాజు కలిసి వారి గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల్లో గిరిజన చట్టాలకు ఉల్లాంఘించి బడాబాబులకు అదానీ,నవయుగ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రోజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ లో నిర్ణయాలు తీసుకొని ఆమోదించి కట్టబెడతమంటే సూస్తూ ఊరుకోమని తిరుగు బాటు చేస్తామని రేగులపాలేం,కొండిభకోట, టముటు,చింతలపాలేం ,బిల్లకంభ,కుడియా గ్రామాల్లో సుమారుగా 850 మంది గిరిజన జనాభా గలరు గ్రామాలు,భూములు ప్రత్యేక్షంగా నష్టపోతున్నారు.మన రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో హైడ్రో పవర్ ప్రోజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని వ్యతిరేక తీర్మానం చేయాలని ఈ నెల 17 న అనంతగిరిలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలందరూ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీసా కమిటీ ఉపాధ్యక్షుడు నారంగి సింహాచలం,కార్యదర్శి గొల్లోరి ఆనంద్,వార్డు మెంబర్ గొల్లోరి గోవింద్,సప్పి దేముడు, జన్నిఈశ్వరరావు,సోమేల దేముడు,కురిసేల ఈశ్వరరావు,గుంట గోవింద్,పాతునీ సన్యాసమ్మ,గొల్లోరి ఆదామ్మ,సీదరి గంగమ్మ,సిపిఎం పార్టీ నాయకులు పాంగి మోహన్,జన్ని సింహాద్రి,నరాజీ సురేస్ బాబు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** విశాఖపట్టణం కలెక్టరేట్లో కవయిత్రి, మొల్ల రామాయణం రచయిత్రి అయిన ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు గురువారం జరిగాయి,కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్ చిరంజీవులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఆమె జీవిత విశేషాలను గుర్తు చేసుకున్నారు, మొల్ల రచనా శైలి సరళమైనదని, ఆమె జీవితం అనుసరణీయమైనదని ప్రశంసించారు,జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి బి. శ్రీదేవి, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి వైపు నడిపిద్దాం

## ఎంపీపీ సత్యనారాయణ



**గోపాలపురం అక్షర విజేత,** మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలం లోని ఎంపీటీసీలు జడ్పిటిసి సర్పంచ్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సక్రమంగా సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజా అవసరాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఈ నిధులను వినియోగించుకోవాలన్నారు. ముందుగా గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయి అనేదానిపై అవగాహన కల్పించుకోవాలన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ శిక్షణ తరగతి కార్యక్రమంలో సర్పంచ్లు ఎండపల్లి శేఖర్ బాబు, ఇళ్ల శ్రీరామమూర్తి, పటాన్ అన్సర్ భాష, చిలక లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు

# కుక్కల దాడిలో గాయపడ్డ లేగ దూడ



**గోపాలపురం అక్షర విజేత,** మండలం ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో కుక్కల స్వైర విహారం రోజురోజుకు పెరుగుతూనే ఉంది. గ్రామ సింహాలుగా చెప్పబడే ఈ కుక్కలు గ్రామాల్లో విచ్చలవిడిగా చంచరిస్తూ కనిపించిన వారిని కరుస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో ఈ కుక్కల సంఖ్య గతంలో ఎన్నడూ లేని విధంగా విపరీతంగా పెరిగిపోయిందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులు ప్రక్కన పడుకుని ఉన్న ఈ కుక్కలు రహదారి వెంబడి ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, కారు నడిపే వారి వెంట ఒక్కసారిగా పరుగుపె డుతూ భయోందోళనలకు గురిచేస్తున్నాయి. ఇటీవల పెద్దగూడెంలో సుమారు ఆరుగురు చిన్న పెద్ద వయసుల వారిని కుక్కలు కరచి గాయపరచిన విషయం తెలిసిందే. అయితే పశువులపై సైతం ఇవి దాడి చేస్తున్నాయి. గతంలో పొలాలకు వెళ్లి అక్కడ ఉన్న పశువుల దూడలను కలిసి గాయపరిచి చంపేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. అదే తరహాలో స్థానిక విద్యుత్ సబ్టేషన్ వద్ద కట్టేసి ఉన్న నలిపల్లి సూరి బాబుకు చెందిన లేగ దూడను కుక్కలు కలిసి గాయపరిచాయి. చెవులు, కాళ్లు, మెడ భాగాలలో కుక్కలు కరిచాయి. లేక దూడ పరిస్థితి విషమంగా ఉండడంతో యజమాని సూరిబాబు దానికి వైద్యం చేయించినట్లు చెప్పారు. దగ్గరుండి వివిధ రకాల ఆహార పదార్థాలను పెట్టి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుకున్నామని సూరిబాబు చెబుతున్నారు. కుక్కల బెడద నుండి పశువులను, మనుషులను కాపాడాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే గ్రామాల్లో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ కనిపించిన వారిని కనిపించినట్లు కరుస్తున్నాయి అన్న విషయాన్ని పెద్దగూడెం వాసులు స్థానిక పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. కుక్కల బెడద నుండి కాపాడాలని కోరారు. అయినా ఇప్పటికీ ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత పంచాయతి అధికారులుస్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రతిభ కనబరిచిన ఎ.ఎమ్.సి విద్యార్థులు




**అక్షర విజేత విశాఖ బ్యూరో::** డా. ఎన్ టి ఆర్ వైద్య ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 26వ రాష్ట్ర అంతర్ వైద్య కళాశాలల క్రీడా పోటీలు 8 మార్చి 2025 నుండి 11 మార్చి 2025 వరకు డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో (చిన్న అవుట్ పల్లి, గన్నవరం) ఘనంగా జరిగాయి,

ఈ పోటీల్లో ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి విశేష విజయాలను సాధించారు,వాలీబాల్ పోటీలో కరుణాకర్ రాజు (కేప్టెన్) నేతృత్వంలో అద్భుత ఆటతీరు కనబరిచి విజేతగా నిలిచారు,అలాగే,బాల్ బ్యాడ్మింటన్ పోటీలో భాను ప్రకాష్ (క్యాప్టెన్) ఆధ్వర్యంలో హోరాహోరీ పోరాటం చేసి రన్నర్-అప్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు,ఈ విజయాల సందర్భంగా ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎస్.ఎమ్ సంధ్యా దేవి(ఎమ్.డి)విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు, క్రీడలతో పాటు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు,ఈ కార్యక్రమంలో భాను సతీష్ (స్పోర్ట్స్ సెక్రటరీ)డా.ఎమ్.ఎస్.ఎన్.పాత్రుడు(ఫిజికల్ డైరెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం మండలం పెదమిరం లో ఘనంగా వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవం...






**అక్షరవిజేత,భీమవరం :** వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భీమవరం మండలం జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ మహి ళా అధ్యక్షురాలు గూడూరి ఉమ బాల మాజీ జడ్పిటిసి చినీమిల్లి వెంకట రాయుడు ఎంపీపీ పెరిచర్ల నరసింహా రాజు మరియు ఉండి మండ లం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహా రాజు సర్పం చులు,ఎంపీటీసీలు మరియు కార్యకర్తలు ఆధ్వర్యంలో బుధవారం వైయస్సార్ పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభు త్వ విప్ ముదునూరి ప్రసాద రాజు,మరియు గూడూరి ఉమబాల మాజీ మంత్రి కారు మూరి నాగేశ్వరరావు మాట్లా డుతూ వైయ స్సార్ ఆశయాల సాధన లక్ష్యంగా ఆవిర్భవిం చిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకు తమ భుజస్కంధాలపై మోస్తున్న కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు నాయకులకి పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఒక్కడితో మొదలై ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొని ప్రజల ఆశీస్సులతో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైఎస్ఆర్సిపి పార్టీ 15 వ సం వత్సరంలోకి అడుగు పెట్టింద ని, ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంటుం దన్నారు. వైఎస్ఆర్సిపి ప్రజల కోసం పనిచేస్తూనే ఉందని అధికారంలో ఉన్న ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం- అభి వృద్ధిని" అందించిందని ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధిం చడం దేశంలోని రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతుం దన్నారు.విలువలకు విశ్వసనీ యతకు ప్రత్యేకంగా నిలిచిన పార్టీ పట్ల నమ్మకంతో విశ్వాసం తో క్షేత్రస్థాయి నుంచి కష్టపడి మరల పూర్వ వైభవం తీసుకు రావాలని సూచించారు.అనం తరం జిల్లా అధ్యక్షులు ముదు నూరి ప్రసాదరాజు ఆధ్వర్యం లో విద్యార్థుల ఫీజు రియంబ ర్స్మెంట్ సమస్యల దృశ్య జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందిం చారు కార్యక్రమంలో సర్పం చులు, ఎంపీ టీసీలు, పార్టీ శ్రేణులు మరియు అభిమా నులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో విస్తృత ఏర్పాట్లుకు పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు



**అక్షరవిజేత,తణుకు:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్న సందర్భంగా హెలి ప్యాడ్, పొలిటికల్ పార్టీ ప్రతిని ధులు, జిల్లా అధికారులు సమావేశం కొరకు హాల్స్, ప్రజా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, ఉమెన్స్ కాలేజీ వద్ద కూరగాయలు మార్కెట్ ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. మార్చి 15 మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లొగన్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శన, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఉమెన్స్ కాలేజ్ వద్ద కూరగాయలు మార్కెట్ ను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలలో అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెలిప్యాడ్, బారికేడింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## జన సేన యువ నేత చరణ్ తేజ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: ప్రెస్ క్లబ్ సభ్యులు



**అక్షర విజేత చిలకలూరిపేట** నియోజకవర్గ జన సేన యువ నాయకులు మండల నేని చరణ్ తేజజన్మదినాన్నిపురస్కరించుకుని ,ఆయన అభిమానులు ఏర్పాటు చేసినటువంటి వేడుకలలో ఆత్మీయ అతిథిగా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ పాల్గొని యువ నేత మండల నేని చరణ్ తేజ కు శాలువ తో సత్కరించి తలపాగను అలంకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతు మానవ సేవే పరమావధి గా ఆపదలో ఉన్నవారిని అదుకోవటం, అపన్న హస్తం అందించటం లో చరణ్ తేజ ముందు వరసలో ఉంటాడని కొనియాడారు, భవిష్యత్తు లో కూడా చరణ్ తేజ సేవా కార్యక్రమాలు ద్వారా పేద ప్రజల ఆశీస్సులు అందుకోని నిండు నూరేళ్ళు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ దరియా వలి, కొచ్చర్ల చందు, సుందర్ బాబు, మనోహర్, రమేష్, రావిపాటి రాజా, శ్రీ కాంత్, బైర సతీష్, తదితరులు పాల్గొన్నారు

# భూముల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:: కలెక్టర్



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు,ప్రభుత్వ ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని,పూర్తి సహకారం అందించాలని సూచించారు,జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు,గురువారం ఉదయం, మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో ఈ మేరకు ఆయన ఆదేశాలు జారీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలని సూచించారు,కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, కూర్చోబెట్టి మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా వినాలని హితవు పలికారు. వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు,రీ సర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు,భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని ఆదేశించారు,భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు,జీవో నెం.301 ప్రకారం గాజువాక పరిధిలోని భూముల క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు,రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు, నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారి పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు, కార్యక్రమంలో విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరి దేవికి నవవర్ణచన...



**అక్షరవిజేత,భీమవరం :** పౌర్ణమి సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 9 రకాల పుష్పాలతో నవవర్ణ చన, చక్రార్చన నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో పట్టణానికి చెందిన గణేశుల ఆనంద్, ఉమాదేవి దంపతులు , లీలా శివ నాగ ధనరాజ్ (నాని)లచే కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 9 రకాల పుష్పాలతో నవవర్ణచన, చక్రార్చన, కుంకుమార్చన, హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ అత్యాశ, అనాలోచిత నిర్ణయాల దుష్పరిణామాలే రాష్ట్ర విద్యుత్ రంగాన్ని, ప్రజల్ని ఇప్పటికీ పట్టిపీడిస్తున్నాయి : మాజీమంత్రి ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**

- 5 ఏళ్లలో జగన్ ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారం రూ.1,29,000కోట్లు : ప్రత్తిపాటి.
- ఎక్కువ ధరకు ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ కొని, తనకు వచ్చిన కమీషన్ల సొమ్మును తాడేపల్లిలో లెక్కపెట్టుకుంటున్నాడు : ప్రత్తిపాటి.
- ఎదుటివారి కన్ను పొడిచి ఆనందించాలనుకున్న జగన్ రెండుకళ్లను గత ఎన్నికల్లో ప్రజలు పొడిచారు : ప్రత్తిపాటి.
- రాష్ట్ర టెక్స్ టైల్ రంగాన్ని ఆదుకోవడంపై ప్రభుత్వం వెంటనే కేంద్రంతో సంప్రదింపులు జరపాలి: పుల్లారావు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ల చోరీ సమస్య ఎక్కువైంది : పుల్లారావు
- దొంగతనాలకు పాల్పడేవారిపై ప్రభుత్వం పీడీ యాక్ట్ లు నమోదుచేయాలి. రైతుల మోటార్లు కొనే వారిపై కూడా కఠినచర్యలు తీసుకోవాలి : పుల్లారావు.



దేశంలో ఏ ముఖ్యమంత్రికి లేని అవగాహన విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉందని, ఆ అనుభవంతోనే రాష్ట్ర విభజన తర్వాత 22 మిలియన్ యూనిట్ల లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను 2019లో ఆయన దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం శాసనసభలో విద్యుత్ రంగం స్థితిగతులపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర టెక్స్ టైల్ రంగం సమస్యలతో పాటు, ఉమ్మడి గుంటూరుజిల్లాలో మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ల చోరీ సమస్యను కూడా మాజీమంత్రి సభద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్ రాష్ట్రం.. జగన్ పాలనలో కోతలు, ప్రజలపై భారీ వాతలకు కేంద్రంగా మారింది...“ చంద్రబాబు మిగులు విద్యుత్ గా మార్చిన రాష్ట్రాన్ని జగన్ తన హాయాంలో విద్యుత్ కోతలకు కేంద్రంగా మార్చాడు. చంద్రబాబు ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్తే, జగన్ తన అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని దారుణంగా దెబ్బతీశా డు. పీపీఏల రద్దు నిర్ణయంతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీసిన జగన్, సోలార్ పవర్ ప్లాంట్లపై దాడులకు పాల్పడి, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల మూసివేతే లక్ష్యంగా వ్యవహరించాడు. తనకు గిట్టని వ్యక్తులు, సంస్థలే లక్ష్యంగా రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థల్ని, వాటి యాజమాన్యాన్ని జగన్ ఇబ్బందులకు గురిచేసి, బిల్లులు కూడా చెల్లించకుండా వేధించి అంతిమంగా రాష్ట్రానికి చీకట్లు మిగిల్చాడు. ఎదుటివాడు ఒక కన్ను పొడిచి ఆనందించిన జగన్ రెండుకళ్లను ప్రజలు గత ఎన్నికల్లో పొడవడం జరిగింది. జగన్ చర్యలతో తానేమీ నష్టపోలేదు. విద్యుత్ ను అధికధరకు కొన్నమందబుద్ధి చర్యల ప్రభావాన్ని నేటికీ రాష్ట్రప్రజలు అనుభవిస్తున్నారు. తాను పెంచిన ఛార్జీల భారం ప్రజలపై మోపిన జగన్, వారినుంచి ముక్కుపిండి మరీ విద్యుత్ ఛార్జీలు వసూలు చేశాడు.జగన్ ఐదేళ్లలో ప్రజలపై రూ.1,29,000కోట్ల భారం మోపాడుట్రూ అప్ ఛార్జీలు, నెలవారీ సర్దుబాట్లు, యూనిట్ ఛార్జీల..ఇతరత్రా పేర్లతో ఐదేళ్లలో రూ.1,29,000 కోట్ల భారం మోపాడు. జగన్ అత్యాశతో పాటు, అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఈ భారం భరించలేక విసిగిపోయారు. ప్రైవేట్ సంస్థల నుంచి అధిక ధరకు విద్యుత్ కొని, తనకు రావాల్సిన కమీషన్లు దండుకొని జగన్ ఆ సొమ్మును లెక్కపెట్టుకుంటూ తాడేపల్లిలో కూర్చు న్నాడనేది వాస్తవం.

2014-19 మధ్య చంద్రబాబు ప్రజలపై పైసా విద్యుత్ ఛార్జీలు వేయలేదు..చంద్రబాబు హాయాంలో 2014-19 మధ్య ప్రజలపై పైసా విద్యుత్ ఛార్జీల భారం వేయలేదు. ఆనాడు ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై మాట్లాడటానికి సాహసం చేయలేదు. కానీ జగన్ తన హాయాంలో ప్రజలపై లక్షా29వేలకు పైగా వేసిన భారం వల్ల నేటికీ రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ కోలు కోవడానికి చాలా సమయం పడుతుంది. కూటమిప్రభుత్వం క్రమక్రమంగా రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సంస్కరిస్తూ, ప్రజలపై భారం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తోంది.రాష్ట్ర టెక్స్ టైల్ రంగం దుస్థితిని కేంద్రానికి తెలియచేసి, పరిశ్రమలను ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలి..రాష్ట్ర టెక్స్ టైల్ రంగం సమస్యలపై నిన్న కూడా సభలో మాట్లాడాను. ప్రత్యేకంగా రాయితీలు, విద్యుత్ సబ్సిడీలు ఇస్తే తప్ప రాష్ట్ర టెక్స్ టైల్ రంగం బతకదని ప్రభుత్వానికి తెలియచేస్తున్నా. కేంద్రప్రభుత్వం కూడా సహాయసహకారాలు అందిస్తేనే ఏపీలో టెక్స్ టైల్ రంగం పుంజుకుంటుం ది. తమిళనాడు టెక్స్ టైల్ రంగాన్ని అక్కడి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్ల, అక్కడ 40 శాతం పరిశ్రమలు మూతపడ్డాయి. బ్యాంకుల ఎన్.పీ.ఏల వల్ల రికవరీ లేక పరిశ్రమలు మూత పడితే, అంతిమంగా నష్టపోయేది ఆ పరిశ్రమలపై ఆధారపడి బతికేవారే. రాష్ట్ర టెక్స్ టైల్ రంగం బతికి బట్టకట్టాలంటే సమస్యను ముఖ్యమంత్రి గారు, ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాలని సభాముఖంగా విజ్ఞప్తిచేస్తున్నాను. పదేపదే సమస్య గురించి చెప్పడానికి కారణం వేలాది మంది ఈ పరిశ్రమల్ని నమ్ముకొని బతుకుతుండటమే. టెక్స్ టైల్ రంగాన్ని నమ్ముకొని, ముఖ్యంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పని చేయడానికి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వేలసంఖ్యల వచ్చి పనిచేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో టెక్స్ టైల్ రంగం బలోపేతానికి, నిలబెట్టడానికి అక్కడి ప్రభుత్వాలు చేపట్టిన చర్యలపై కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ల దొంగలపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలి. లిఫ్ట్ స్కీముల మోటార్ల చోరీతో రైతులు, ప్రజలు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కువశాతం లిఫ్ట్ ఇరిగేషన్లు చిలకలూరిపేట నియోజకవర్గంలోనే ఉన్నాయి. దాదాపు 55కు పైగా ప్రధాన లిఫ్ట్ ఇరిగేషన్ల సాయంతోనే మా ప్రాంతంలో వ్యవసా యం జరుగుతోంది. వాటిలోని మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురవుతుండటం మా ప్రాంతా నికి ప్రధాన సమస్యగా తయారైంది. దొంగిలించిన మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు కొనేవారిపై నిఘా పెట్టి, వారిపై పీడీయాక్ట్ పెట్టి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎన్నో గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతుంది. దొంగలభయంతో గ్రామాలకు తాగునీరు కూడా అందని పరిస్థితి. చిలకలూరిపేట నియోజకవర్గంలోని పసుమర్రులో తాగునీటి సమస్య పరిష్కారంకోసం రూ.4లక్షలు చెల్లించి, అద్దెకు మోటార్లు తీసుకురావడం జరిగింది. సమస్యను కళ్లారా చూశాను కాబట్టి, రైతుల.. ప్రజల తాగు, సాగునీటి అవస్తలు తెలిసిన వ్యక్తిగా సమస్య ను సభ దృష్టికి తీసుకొచ్చాను.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ సంచులను వినియోగించాలి



**అక్షరవిజేత,భీమవరం :** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ ప్లాస్టిక్ రహిత సమాజం గా చేయడానికి చేస్తున్న అవగా హన కార్యక్రమం విశేష స్పందనతో సాగుతుందని ఆర్టీసి రీజనల్ మేనేజర్ వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ తూర్పు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నరహరిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరంలోని ఎలక్ట్రికల్ కార్యాలయం, ఆర్టీసి డిపో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నెల రోజులుగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మా రెండు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నిషేధంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని, ప్లాస్టిక్ ను కూడా నిషేధించామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్లాస్టిక్ రహిత ప్రతిజ్ఞ నిర్వహించి 150 మందికి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి శ్రీనివాసరావు, పి శ్రీనివాస్, జిల్లాలోని 6 ఆర్టీసి డిపో మేనేజర్లు, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం




**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం అపోలో వారి అధ్వర్యంలో తుని ఏరియా హాస్పిటల్ లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవేర్నెస్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా తుని ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ గంట్ల చిన్నారావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 850 మిలియన్ల కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలియజేశారు. ఈ వ్యాధి ప్రజలకు తెలియకుండానే వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవుతున్నారని, మన శరీరంలో అవయవాలను సమూలంగా నాశనం చేసి అనారోగ్యానికి గురికావడానికి ప్రస్తుతం ఉన్నటువంటి ఆహారపు అలవాట్లని, నిద్రలేమి, ఒత్తిడి లోనవ్వడం, షుగర్ వ్యాధి బారిన పడడం వలన కిడ్నీ వ్యాధి బారిన పడి అనేక మంది బాధపడుతున్నారని తెలియజేశారు.తుని ఏరియా ఆసుపత్రిలో రోజుకి 36 నుండి 40 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాల్సిస్ జరుగుతుందని తెలిపారు .ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా అన్ని సదుపాయాలు సమకూర్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ తటవర్తి రాజా, డయాలసిస్ యజమాని తుని నానాజీ, అపోలో డాక్టర్లు, కిడ్నీ రోగులు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చర్మ సంబంధిత వ్యాధుల శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్





**అక్షరవిజేత,భీమవరం :** చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతిఒక్కరూ చర్మ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. భీమవరం జెపి రోడ్డులోని ఆనంద బ్లడ్ బ్యాంక్ వీధిలో ప్రియాంక స్కిన్ కేర్ సెంటర్ వద్ద పౌర్ణమి సందర్భంగా గురువారం ఉచిత చర్మ సంబంధిత వ్యాధుల శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. చర్మంపై ఎక్కడైనా, ఏదైనా తేడా కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డా ప్రియాంక వర్మ మాట్లాడుతూ చర్మ సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తిస్తే త్వరగానే నయం చేసుకోవచ్చు నని, చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదని, పరిశుభ్రత అనేది తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అనంతరం 112 మంది ఉచిత చర్మ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. డిటిడిసి బాబు మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజున రాఘవరాజు ట్రస్ట్ ద్వారా ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సాయంత్రం హోమం చేస్తున్నామని అన్నారు. పిఎస్ఎన్ రాజు, వైద్యులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీకాకుళపు కాళీ కృష్ణ



**అక్షర విజేత, దేవరపల్లి** దేశంలో పలు సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తూ చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న డాక్టర్ పొట్టి శ్రీరాములు స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి. మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త. డాక్టర్ శ్రీకాకుళం కాళీ కృష్ణ నియమితులయ్యారు పారిశ్రామికవేత్తగా సామాజిక వేత్తగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పటికే పలు అవార్డులు అందుకున్న కాళీ కృష్ణ మాట్లాడుతూ.ఈ అవార్డును అందుకోవడం తనలో బాధ్యతను మరింత పెంచిందని శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాళీ కృష్ణ అన్నారు.జాతీయస్థాయిలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని సంస్థ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇటీవలే కాళీ కృష్ణకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నారురాష్ట్రఉపాధ్యక్షులుగా రెండు సంవత్సరాలు ఈయన పనిచేస్తారు.

## జిల్లాలోని రైతులు అధిక ఆదాయం పొందేందుకు పూల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**అక్షరవిజేత భీమవరం:** బుధవారం జువ్వలపాలెం రోడ్డు ఆనంద ఇన్ హౌటల్ నందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పూలసాగు మరియు ఉద్యాన విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన సదస్సు లో రైతులకు శిక్షణ తరగతుల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పూల ప్రదర్శనను తిలకించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సింగపూర్, మలేషియా దేశాలతో పాటు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, రాయలసీమ, కడియం పూల సాగుకు ప్రసిద్ధిగాంచడం తోపాటు, అక్కడి రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారు అన్నారు. జిల్లాలో ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పూల్ మకాన్ సాగుకు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని పెనుగొండ, సిద్ధాంతం ప్రాంతాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారని, అలాగే జిల్లాలో పువ్వుల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రైతులను అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. పూల సాగుకు ప్రాథమిక పెట్టుబడి కొంత ఎక్కువగా ఉన్న పువ్వులు కోతకు వస్తే అధిక ఆదాయాన్ని పొందుతారన్నారు. పూల సాగుకు పెట్టుబడిగా టర్మ్ లోన్స్ 5 సంవత్సరాలు అనంతరం చెల్లించేలా అందజేయడం జరుగుతుందని, అలాగే నా బార్డు, డిఆర్డిఏ రుణాలుతో పాటు, ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మల్లె తోట సాగుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డెకరేటివ్ ఫ్లవర్స్ కు దేశ, విదేశాలలో మంచి గిరాకీ ఉందని, పెరవలి మండలం కాపవరంలో ఐదు ఎకరాలలో ఆర్కిడ్ ఫ్లవర్స్ సాగు విజయవంతంగా చేస్తున్నారని, నేను కూడా స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఒక్కొక్క పువ్వు సుమారు రూ.30/- నండి రూ.150/- వరకు ధర పలుతోందని, అంతకన్నా ఎక్కువ ధర పలికే పువ్వులు కూడా ఉన్నాయన్నారు. పాలి హౌస్ షేడ్స్ లో ఈ పువ్వుల సాగును చెప్పటాల్సి ఉందన్నారు. పూలు సాగుకు తక్కువలో తక్కువ 10 సెంట్లు నుండి ఒక ఎకరం వరకు సాగు చేసుకోవచ్చని, దశల వారి సాగును పెంచుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎక్స్పోరర్ విజిట్స్ ను ఏర్పాటు చేయాలని, రైతులను కలిసి అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. పువ్వులు సాగు అధిక ఆదాయంతో పాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలుగచేస్తాయని, సాగుదారులకు సంతృప్తినిస్తాయన్నారు. ప్రపంచంలో పూల సాగులో భారతదేశం రెండవ స్థానంలోను, చైనా మొదటి స్థానంలోను ఉన్నాయన్నారు. మన దేశంలో 2,85,000 హెక్టార్లలో పూల సాగు జరుగుతుందన్నారు. ప్రపంచంలో 35 శాతం పూల సాగు భారతదేశంలో ఉన్నదని తెలిపారు. తమిళనాడులో 21%, కర్నాటకలో 16%, ఆంధ్రప్రదేశ్ 14% పూల సాగు చేస్తున్నారన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ 19,000 హెక్టార్లలో పూల సాగు చేస్తూ 3 వ స్థానంలో ఉన్నదన్నారు. జిల్లాలో ప్రస్తుతం పూల సాగును రైతులు తక్కువ స్థాయిలో చేపట్టడం జరిగిందని, మన జిల్లా వాతావరణం, నేలలు, పుష్కలమైన సాగునీరు పులసాగుకు అనువైనవన్నారు. ప్రభుత్వము పెద్ద ఎత్తున పూలసాగును ప్రోత్సహిస్తున్నదన్నారు. మన జిల్లాలో 2 లక్షల హెక్టార్లు సాగు భూమిలో 1.20 లక్షల హెక్టర్లు వరి సాగు ఉన్నది. 50,000 హెక్టార్లలో ఆక్వా చెరువులు ఉన్నాయని తెలిపారు. ఇతర వ్యవసాయ పంటలు పోను 15,000 హెక్టార్లలో మాత్రమే ఉద్యాన పంటల సాగు ఉన్నదన్నారు. జిల్లాలో రైతులు అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల వైపు పంట మార్పిడి చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల కొరకు సాగు భూమి లభ్యత తక్కువ ఉన్న కారణంగ తక్కువ విస్తీర్ణంలో చేపట్టి పాలి హౌస్ విదానం ద్వారా హై వాల్యూ క్రాప్స్ ని పండించాలని సూచించారు. పాలి హౌస్ సాగులో బహిరంగ సాగు కంటే మూడు రేట్లు దిగుబడులు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నదన్నారు. పాలి హౌస్ ద్వారా క్యాప్సికమ్, బ్రిటిష్ కుకుంబర్, జెర్బరా, ఆర్కిడ్ వంటి అధిక విలువ గల కూరగాయలు మరియు పూల సాగును చేపట్టి లాభాలను పొందవచ్చు అన్నారు. పాలి హౌస్ నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50% రాయితీగా గరిష్ఠంగా ఎకరానికి రూ.16.00 లక్షల రాయితీ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాలి హౌస్ లో పూలు మరియు కూరగాయల పంటల సాగుకు ఎకరానికి గరిష్ఠంగా రూ.5.00 లక్షల రాయితీ సదుపాయం వుందని తెలిపారు. అవకాశాన్ని అభ్యుదయ రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.తొలుత పూల సాగు పై కెవికె హెడ్ డా.మల్లికార్జున్, డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ డాక్టర్ డివిఎస్ రాజు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పూల సాగుకు ఉన్న అవకా శాలు, దేశ విదేశాల్లో మార్కె టింగ్ వంటివాటిపై కార్యక్రమం లో వివరించారు.ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్ దేవానంద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, ఉండి కెవికె హెడ్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున్, కడియం మండలం వేమగిరి రీజనల్ సెంటర్ డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డివిఎస్ రాజు, హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, కొవ్వూరు హార్టికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, సైంటిస్ట్ డాక్టర్ వి.శివకుమార్, వేమగిరి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రాంపాల్, రైతులు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానానికి ముందుకు రావాలి కలెక్టర్ హరేంద్ర ప్రసాద్




**అక్షర విజేత విశాఖ బ్యూరో::** బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను వారి కుటుంబీకులు దానం చేసి ఆదర్శవంతంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధ్ర ప్రసాద్ పిలుపు నిచ్చారు,గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆర్కే బీచ్ లో జీవన్ దాన్ ఏపీ ఆధ్వర్యంలో జరిగిన వాక్ థాన్ అన్ ఆర్గాన్ డొనేషన్ అవేర్నెస్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి చేసిన అవయవదానంతో 8 మంది వివిధ రోగులకు అవసరమైన అవయవాలు అమర్చవచ్చున్నారు, ఇప్పటివరకు 4312 మంది జీవన్ దాన్ ద్వారా వివిధ అవయవాల కోసం ఎదురు చూస్తున్నా న్నారు, గత సంవత్సరం అవయవ దానం ద్వారా 210 మందికి స్వస్థత చేకూరిందన్నారు,వీటి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఫస్ట్ కమ్ ఫస్ట్ సెర్వ్ పద్ధతిలో అందుబాటులోకి వచ్చిన అవయాలను సమకూరుస్తున్నామన్నారు,శరీరంలో వ్యర్థాలను శుద్ధి చేసే కిడ్నీలను చాలా కాపాడు కోవాలన్నారు, తనకు కూడా గతంలో ఎడమ కిడ్నీలో రాళ్ళు వచ్చాయని, తగిన వైద్యం చేయిస్తే తగ్గిందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 3 లీటర్ల మంచి నీటిని తీసుకుని,మూత్ర విసర్జన సరైన సమయంలో చెయ్యాలన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ అవయవదానం చేసినప్పుడు ఆయా అవయవాలు సకాలంలో సంబంధిత ఆసుపత్రికి చేరేందుకు వీలుగా తమ పోలీసు శాఖ గ్రీన్ ఛానెల్ అనే అత్యవసర రహదారి రవాణా వ్యవస్థను తాత్కాలికంగా ఏర్పాటు చేసి రోగులకు పూర్తిగా సహకరిస్తామన్నారు,విదేశాల్లో హృదయ రోగులకు కృత్రిమ గుండెను అమర్చి విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేశారన్నారు,అలానే పంది గుండెను కూడా మానవులకు అమర్చి చేసిన ప్రయోగాలు విజయవంతమయ్యా యన్నారు, ఈ విధానాలు మన దేశం లో రావడానికి ఇంకా కొంత సమయం పట్టొచ్చున్నారు,ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఇటీ వల విమ్స్ ఆసుపత్రిలో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ రంగ ఆసుపత్రులు కూడా ప్రయివేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసి పోవని నిరూపించామన్నారు, బ్రెయిన్ డెడ్ అయిన పేషెంట్ కు సంబంధించి వైద్యులు ఇచ్చే డిక్లరేషన్ ప్రక్రియ చాలా సంక్లిష్టంగా ఉందని, దీన్ని సులభతరం చెయ్యాల్సి ఉందన్నారు,ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా దాదాపు అన్ని ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితంగానే చేస్తారన్నారు అవసరమైన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు,కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి తదితరులు పాల్గొన్నారు,అనంతరం అవయవ దాన ప్రాధాన్యతను తెలుపుతూ పలు ప్రయివేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, పలు వైద్య కళాశాలల విద్యార్థులు వైఎంసిఎ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## యువత పోరు .. దద్దరిల్లిన నెల్లూరు..






**అక్షర విజేత ఉదయగిరి..** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.. అంతకుముందు వి ఆర్ సి సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడినుండి భారీగా తరలి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల కార్యకర్తలు నాయకులు కూటమి ప్రభుత్వ మోసపూరిత వైఖరి పై నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్నారు. తదనంతరం జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరితో విద్యార్థులు నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని సకాలంలో ఫీజులు చెల్లించక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఎంతో ఉన్నతంగా ఆలోచించి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ ఆయన చనిపోయిన తర్వాత పాలించిన ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీరం చేస్తే తరువాత అధికారంలో వచ్చిన ఆయన తనయుడు ఇంకొంచెం మిన్నగా ఆ పథకానికి మెరుగులు దిద్ది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తే , కూటమి ప్రభుత్వం యువతకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాలు అని నమ్మించి మోసం చేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలు నెరవేరలా చేస్తామని ఆయన చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ యాదవ్, ఆనం విజయకుమార్ రెడ్డి, కిలివేటి .సంజీవయ్య, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మేరుగా మురళి మరియు కార్పొరేటర్లు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు విద్యార్థి విభాగాల అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు..

**రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు..**

ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు నెల్లూరు కలెక్టరేట్ వద్ద యువత పోరు కార్యక్రమానికి నియోజవర్గంలో ఉన్న అన్ని మండలాల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తల్లిదండ్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు...

